సంచలన దినపత్రిక

# హంస కలం వార్త

PRGI :T/TG/2026/0126/4786/1242








తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :64,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-, ఆదివారం 22- 03 - 2026


## ఇరాన్ యొక్క యురేనియం శుద్ధి చేసే సామర్థ్యాన్ని భారీగా దెబ్బతీశాం



- పశ్చిమ ఆసియా లో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది.

పశ్చిమ ఆసియా లో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. మిగతా 2లో

## దశాబ్దాల తర్వాత వ్యతిరేక ఓట్లను ప్రకటించిన ప్రభుత్వం



ఉత్తర కొరియాలో జరిగిన పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో ఎప్పటిలాగే అధికార వర్కర్స్ పార్టీ ఆఫ్ కొరియా ఘన విజయం సాధించింది.

ఉత్తర కొరియాలో జరిగిన పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో మిగతా 2లో

## ట్రంప్ మాత్రమే ప్రపంచ శాంతిని సాధించగలరు



పశ్చిమాసియాలో యుద్ధం పతాకస్థాయికి చేరిన వేల జపాన్ ప్రధాన మంత్రి సనాఏ తకాఇచి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

పశ్చిమాసియాలో యుద్ధం పతాకస్థాయికి చేరిన వేల జపాన్ ప్రధాన మంత్రి సనాఏ తకాఇచి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## ఎక్కడపడితే అక్కడ బుల్డోజర్ల చప్పుళ్లు



- ఎన్నికల్లో గెలిస్తే 25 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇష్టానుసారంగా ఇళ్లను కూల్చే దందాకు ప్రభుత్వం తెరలేపిందని..ఎక్కడపడితే అక్కడ బుల్డోజర్ల చప్పుళ్లు వినపడుతున్నాయని బీజేపీపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.
- పట్టా భూములనూ నిషేధిత జాబితాలో చేర్చారని తప్పుబట్టారు.
- జాబితాలో ఒకప్పుడు 64 లక్షల ఎకరాల భూములుండగా, ఇప్పుడు కోటి ఎకరాలకు పెంచి దందాలకు తెరలేపారని సర్కారును విమర్శించారు.

ఎన్నికల్లో గెలిస్తే 25 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇష్టానుసారంగా ఇళ్లను కూల్చే దందాకు ప్రభుత్వం తెరలేపిందని..ఎక్కడపడితే అక్కడ మిగతా 2లో

- తెలంగాణ శాసనసభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇవాళ ప్రవేశపెట్టారు.
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అనుమతితో బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించిన ఆయన, తమ ప్రభుత్వ లక్ష్యాలను మరియు ప్రాధాన్యతలను సభకు వివరించారు.
- ప్రజలే మాకు పరామావధి. సభలో బడ్జెట్ ప్రవేశపెట్టే ఈ గొప్ప అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని భట్టి విక్రమార్క తన ప్రసంగాన్ని ప్రారంభించారు.
- రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని, దేశంలోనే తెలంగాణను నంబర్ వన్‌గా నిలపడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.
- ఇందుకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. బడ్జెట్ అంటే కేవలం అంకెల చుట్టూ తిరిగే సంఖ్యల గారడీ కాదని.. వాస్తవాలకు దగ్గరగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా దీనిని రూపొందించామని అన్నారు.

# తెలంగాణ బడ్జెట్

# రూ.3,24,234 కోట్లు

**అక్కడ కొత్తగా అంబేడ్కర్ నాలెడ్జ్ టవర్..**

**1.15 కోట్ల కుటుంబాలకు “ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా” పథకం**

**పశు సంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు**

**విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు**

**విద్యా శాఖకు రూ.26,674 కోట్లు**

తెలంగాణ శాసనసభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇవాళ ప్రవేశపెట్టారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అనుమతితో బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించిన ఆయన, తమ ప్రభుత్వ లక్ష్యాలను మరియు ప్రాధాన్యతలను సభకు వివరించారు. ప్రజలే మాకు పరామావధి. సభలో బడ్జెట్ ప్రవేశపెట్టే ఈ గొప్ప అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని భట్టి విక్రమార్క తన ప్రసంగాన్ని ప్రారంభించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని, దేశంలోనే తెలంగాణను నంబర్ వన్‌గా నిలపడమే మిగతా 2లో



## కుంభకోణాల కోసమే ఈ బడ్జెట్.. ప్రజాప్రయోజనం ఏదీ లేదు



- బడ్జెట్ మొత్తం మోసమని, అన్ని వర్గాల ప్రజల చెవిలో కాంగ్రెస్ ప్రభుత్వం పువ్వులు పెట్టిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి విమర్శించారు.
- బడ్జెట్ మొత్తంలో ఎక్కడ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే అంశమే లేదన్నారు.
- ఆరు గ్యారంటీల ఊసే తీయలేదని మండిపడ్డారు.

హైదరాబాద్ : బడ్జెట్ మొత్తం మోసమని, అన్ని వర్గాల ప్రజల చెవిలో కాంగ్రెస్ ప్రభుత్వం పువ్వులు పెట్టిందని మాజీ మంత్రి, మిగతా 2లో

## ఇచ్చిన హామీలన్ని నెరవేర్చేదాకా..

# కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీస్తాం


**ఇంతవరకు ఒక్క గ్యారంటీని నెరవేర్చిందు**

- ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శించారు.
- ఎన్నికలు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాల్సిందేనని స్పష్టం చేశారు.
- అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు.



ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శించారు. ఎన్నికలు ముందు కాంగ్రెస్ ఇచ్చిన మిగతా 2లో

## 2,15,200 కోట్లతో జాగృతి ప్రజా బడ్జెట్



నా పోరాటం ముగ్గురిపైనే: కవిత

తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి తెరలేపుతున్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తన రాజకీయ అజెండాను స్పష్టం చేశారు.

తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి తెరలేపుతున్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తన రాజకీయ అజెండాను స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లోని మిగతా 2లో

## అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌ను ఈ దాడులు మరింతగా దెబ్బ తీస్తాయి’

**దాడులు గర్హనీయం: మోదీ**

- తీవ్రంగా ఖండించిన భారత్
- చర్చలు, దౌత్యమే మార్గం: మోదీ
- యుద్ధ పరిణామాలపై ఆందోళన
- ఒమన్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేసియా అధినేతలతో సంభాషణ
- పశ్చిమాసియాలో కీలక ఇంధన వనరులపై దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది.



న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో కీలక ఇంధన వనరులపై దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. “ప్రపంచమంతటినీ ఎంతగానో కలతకు గురి చేసే అంశమిది. ఇప్పటికే ఒడిదొడుకుల్లో ఉన్న అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌ను ఈ దాడులు మరింతగా మిగతా 2లో

## వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండుతాయి



- ‘శ్రీ పరాభవ నామ సంవత్సరం’పై కిషన్ రెడ్డి ఆసక్తికర విశ్లేషణ
- హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఉగాది శోభతో కళకళలాడింది
- ‘శ్రీ పరాభవ నామ సంవత్సర’ ఉగాది వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలుగు ప్రజలందరికీ నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మిగతా 2లో

- సీఎం వాహనం రిజిస్ట్రేషన్ కంపెనీకి 9 టెండర్లు
- ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లలో స్కాంలు కొనసాగుతున్నాయని హరీశ్‌రావు ఆరోపించారు.
- రిటైర్డ్ ఉద్యోగులను పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి స్కాంలు చేస్తున్నాడని అన్నారు.
- అందులో సీఈ, ఈఎన్‌సీ అందరూ రిటైర్డ్ వాళ్లే ఉన్నారని తెలిపారు.
- నాలుగైదు స్కూళ్లను ప్యాకేజీ చేసి అన్యాయాలకు తెర తీశారని హరీశ్‌రావు మండిపడ్డారు.
- వీటి టెండర్లలో రూ.1000 కోట్ల స్కాం జరిగిందని అన్నారు. ఇందులో బీజేపీ వారికి ఒకటి, రెండు ప్యాకేజీలు దక్కాయని తెలిపారు.
- సమయం వచ్చినప్పుడు ఆ వివరాలన్నీ బయటపెడతామని స్పష్టం చేశారు.

## ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లలో

# వెయ్యి కోట్ల స్కాం

**తెలంగాణలో మరో భారీ స్కామ్..! ఆధారాలతో సహా బయటపెడతా...**

**భారీ అవినీతి జరుగుతోంది**

**సీఎం, డిప్యూటీ సీఎం నియోజకవర్గాలపై అనుమానాలు**

ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లలో స్కాంలు కొనసాగుతున్నాయని హరీశ్‌రావు ఆరోపించారు. రిటైర్డ్ ఉద్యోగులను పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి స్కాంలు చేస్తున్నాడని అన్నారు. అందులో సీఈ, ఈఎన్‌సీ అందరూ రిటైర్డ్ వాళ్లే ఉన్నారని తెలిపారు. నాలుగైదు స్కూళ్లను ప్యాకేజీ చేసి అన్యాయాలకు తెర తీశారని మిగతా 2లో



## మళ్లీ తొక్కుకుంటూ వస్తాం



- 2029 ఎన్నికలూ పాసింగ్ క్లౌడ్స్ మాత్రమే... 2034 వరకు ఈ ప్రభుత్వమే ఉంటుంది
- ప్రజాస్వామ్యంలో ప్రజలే రాజులుగా మారి తమ సేవకులను నియమించుకుంటారు... ఇప్పటికైనా అది గ్రహించాలి
- నేను కష్టజీవిని. తెలియకపోతే నేర్చుకుంటాను. ఇతరులకు నేర్పుతాను. ఇదే పంథాలో ముందుకెళ్లి అనుకున్నవి కచ్చితంగా సాధిస్తాను

2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ మిమ్మల్ని మళ్లీ తొక్కుకుంటూ అధికారంలోకి వస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మిగతా 2లో

## ఇరాన్ యొక్క యురేనియం శుద్ధి చేసే సామర్థ్యాన్ని భారీగా దెబ్బతీశాం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రత్యక్ష విజ్ఞప్తి మేరకు, ఇరాన్‌లోని అత్యంత కీలకమైన 'అసలుయే' నాచురల్ గ్యాస్ ఫీల్డ్‌పై దాడులు చేయకూడదని ఇజ్రాయెల్ నిర్ణయించుకుంది.ఈ మేరకు ఇశ్రాయేల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు అధికారిక ప్రకటన చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోరిక మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా ప్రకటించారు. అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను దృష్టిలో ఉంచుకుని, చమురు, గ్యాస్ సరఫరాకు ఆటంకం కలగకుండా ఉండేందుకు ట్రంప్ ఈ విజ్ఞప్తి చేసినట్లుగా తెలుస్తోంది. ఇరాన్ ఇంధన వనరులపై దాడులకు తాత్కాలిక విరామం ప్రకటించినప్పటికీ, ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని ఇప్పటికే కోలుకోలేని విధంగా దెబ్బతీశామని నెతన్యాహు స్పష్టం చేశారు.గత 20 రోజులుగా అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా నిర్వహించిన దాడుల వల్ల ఇరాన్ రక్షణ వ్యవస్థ ఛిన్నాభిన్నమైందని నెతన్యాహు పేర్కొన్నారు.

## దశాబ్దాల తర్వాత వ్యతిరేక ఓట్లను ప్రకటించిన ప్రభుత్వం

ఎప్పటిలాగే అధికార వర్కర్స్ పార్టీ ఆఫ్ కొరియా ఘన విజయం సాధించింది. ఈ నెల 15న జరిగిన ఈ ఎన్నికల్లో కిమ్ జోంగ్ ఉన్ నాయకత్వంలోని పార్టీ, దాని మిత్రపక్షాలు ఏకంగా 99.93 శాతం ఓట్లను కైవసం చేసుకున్నాయి. అయితే, ఈసారి ఫలితాల్లో ఒక అనూహ్యమైన, ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా ఓట్లు పోలైన విషయాన్ని ఆ దేశ ప్రభుత్వమే అధికారికంగా ప్రకటించింది.ఉత్తర కొరియా 15వ సుప్రీం పీపుల్స్ అసెంబ్లీ కోసం జరిగిన ఈ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా అన్ని స్థానాలనూ అధికార కూటమి అభ్యర్థులే గెలుచుకున్నారు. దేశంలో నమోదైన ఓటర్లలో ఏకంగా 99.99 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఇది ఒక రికార్డు అని ప్రభుత్వ మీడియా సంస్థ కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది. విదేశాల్లో లేదా సముద్రంలో విధుల్లో ఉన్న కొద్దిమంది మాత్రమే ఓటు వేయలేదని తెలిపింది.ఫలితాల ప్రకారం అధికార పార్టీకి అనుకూలంగా 99.93 శాతం ఓట్లు పోలయ్యాయి. మిగిలిన 0.07 శాతం ఓట్లు అధికార అభ్యర్థులను తిరస్కరిస్తూ పోలైన వ్యతిరేక ఓట్లు అని ప్రభుత్వం అంగీకరించింది.

## ట్రంప్ మాత్రమే ప్రపంచ శాంతిని సాధించగలరు

ట్రంప్ మాత్రమే ప్రపంచ శాంతిని సాధించగలరని ఆకాశానికెత్తారు. వాషింగ్టన్‌లోని వైట్ హౌస్‌లో ట్రంప్‌తో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రపంచం తీవ్రమైన భద్రతా సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ భారీగా దెబ్బ తినే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఈ కఠిన పరిస్థితుల్లో శాంతి సాధనకు అవసరమైన ధైర్యం, దృఢ సంకల్పం ట్రంప్ వద్ద మాత్రమే ఉన్నాయని స్పష్టం చేశారు. అంతర్జాతీయ సమాజం తరఫున ఈ సందేశాన్ని ట్రంప్‌కు అందిస్తున్నట్లు తెలిపారు.ఇదే సందర్భంగా తకాఇచి ఇరాన్‌తో కూడా సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులను ఖండిస్తున్నామని అన్నారు. హర్మూజ్ జలసంధి మూసివేత విషయంలో ఇరాన్ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. ఆ ప్రాంతంలో శాంతి భద్రతలు కాపాడటం అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు.

## ఎక్కడపడితే అక్కడ బుల్డోజర్ల చప్పుళ్లు

బుల్డోజర్ల చప్పుళ్లు వినపడుతున్నాయని బీజేపీపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. పట్టా భూములనూ నిషేధిత జాబితాలో చేర్చారని తప్పుబట్టారు. జాబితాలో ఒకప్పుడు 64 లక్షల ఎకరాల భూములుండగా, ఇప్పుడు కోటి ఎకరాలకు పెంచి దందాలకు తెరలేపారని సర్కారును విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని భూములను నిషేధిత జాబితాలో చేర్చారు? ఎన్ని భూములను తొలగించారు? అనే అంశంపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితా నుంచి భూముల తొలగింపు కోసం ముఖ్యమంత్రి చెపితేనే నిరభ్యంతర పత్రం(ఎన్‌ఓసీ) జారీ చేస్తున్నారని ఆరోపించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై బుధవారం శాసనసభలో రెండో రోజు జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. యాచారం భూములపై విచారణ ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించారు.రూ.2.5 లక్షల కోట్లు విలువ చేసే ప్రభుత్వ, దేవాదాయ, వక్ఫ్‌భూములు అన్యాక్రాంతమైనట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గతంలో మీడియాకు వెల్లడించారని గుర్తు చేస్తూ వాటిని తిరిగి స్వాధీనం ఎందుకు చేసుకోలేదని నిలదీశారు. ఆర్‌ఆర్ (రేవంత్‌రెడ్డి) ట్యాక్స్‌తో స్థిరాస్తి రంగం కుప్పకూలిందని, జీఎస్టీ ఆదాయం 5 శాతం తగ్గిందని, వృద్ధి తిరోగమనం పాలైందని విమర్శించారు. నిషేధిత జాబితాలో చేర్చిన భూములకు సంబంధించిన ఆధారాలుంటే సభ ముందు ఉంచాలని, లేకుంటే ఫిర్యాదు చేయాలని ఏలేటికి మంత్రి పొన్నం సూచించారు. జీవో 317 బాధిత ఉద్యోగుల సమస్యలను వీలైనంతగా పరిష్కరించామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. స్థానికత, రాష్ట్రపతి ఉత్తర్వులు అడ్డంకిగా మారడంతో కొందరి సమస్య పరిష్కారం కాలేదన్నారు. 317 జీవో బాధిత ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని ఏలేటి చేసిన ఆరోపణలను పొన్నం తోసిపుచ్చారు. రాష్ట్రంలోని 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తెచ్చారా? గాడిద గుడ్డు తెచ్చారా? అనే అంశంపై సభలో మాట్లాడాలని ఆ పార్టీ సభ్యులకు పొన్నం సూచించారు. 12 ఏళ్లలో కేంద్రం తెలంగాణకు రూ.12--13 లక్షల కోట్ల వరకు నిధులిచ్?చందని, దీనిపై సభలో చర్చ పెడితే మాట్లాడడానికి సిద్ధమని ఏలేటి బదులిచ్చారు.

## కుంభకోణాల కోసమే ఈ బడ్జెట్.. ప్రజాప్రయోజనం ఏదీ లేదు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి విమర్శించారు. బడ్జెట్ మొత్తంలో ఎక్కడ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే అంశమే లేదన్నారు. ఆరు గ్యారంటీల ఊసే తీయలేదని మండిపడ్డారు. కేవలం కుంభకోణాల కోసమే కాంగ్రెస్ సర్కారోళ్లు ఈ బడ్జెట్ పెట్టుకున్నరని ఆరోపించారు.నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై బడ్జెట్‌లో ఎలాంటి అంశం లేదని విమర్శించారు. రైతు భరోసాను ఇచ్చిన మాట ప్రకారం ఈ సారైనా ఎకరానికి రూ.15 వేలకు పెంచుతారని ఆశించామని, కానీ ఊసే తీయలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆఖరికి ఆ రూ.12 వేల చొప్పున కూడా ఎప్పుడు ఇస్తారో చెప్పలేదని ధ్వజమెత్తారు. రైతులకు ఏడాదికి రూ.12 వేల అంశం కూడా ఉత్తమాటగానే మిగిలిపోయిందని విమర్శించారు.ఇక మహిళకు నెలకు రూ.2500 ఇస్తామని ఎన్నికల సందర్భంగా రేవంత్‌రెడ్డితోసహా కాంగ్రెస్ నేతలు జోరుగా ప్రచారం చేశారని, కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఆ హామీని నెరవేర్చలేదని జగదీష్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇది ఆడబిడ్డలను దగా చేయడమేనని మండిపడ్డారు. వృద్ధ్యాప్య పింఛన్‌లు, వికలాంగ పింఛన్‌ల విషయంలో కూడా ప్రభుత్వం మాటతప్పిందని విమర్శించారు. వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులు రూ.6 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆగ్రహించారు.

## వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండుతాయి

హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఉగాది శోభతో కళకళలాడింది. 'శ్రీ పరాభవ నామ సంవత్సర' ఉగాది వేడుకల్లో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలుగు ప్రజలందరికీ నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పండితులు వినిపించిన పంచాంగ శ్రవణం అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.కొత్త ఏడాది పేరు 'పరాభవ' అని ఉండటంపై కిషన్‌రెడ్డి ఒక విభిన్నమైన విశ్లేషణ ఇచ్చారు. "పరాభవం అనే పదం మన దేశానికి కానీ, ధర్మాన్ని నమ్మే మన ప్రజలకు కానీ వర్తించదు. ఈ పరాభవం కేవలం భారతదేశ ఎదుగుదలను ఓర్వలేని శత్రువులకు, దేశద్రోహులకు మాత్రమే ఎదురవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. పుణ్యభూమి అయిన భారతావనిలో ఈ ఏడాది శుభ ఫలితాలే రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు.పండితులు వివరించిన పంచాంగం ప్రకారం... ఈ ఏడాది దేశ భవిష్యత్తు ఎంతో ఆశాజనకంగా ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండుతాయని, రైతులు సుఖసంతోషాలతో ఉంటారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలతో సతమతమవుతున్నా, ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ మాత్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని గుర్తు చేశారు.ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మన జీవితానికి ప్రతీక అని, తీపి-వగరు-చేదు అన్నీ కలిస్తేనే జీవితమని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా, 140 కోట్ల మంది భారతీయులు ఐక్యంగా నిలబడితే ఏ సమస్యనైనా అధిగమించవచ్చని అన్నారు.

## మళ్లీ తొక్కుకుంటూ వస్తాం

బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. '2023 ఎన్నికల్లో బరాబర్ మీ నెత్తిపై కాళ్లు పెట్టి తొక్కుకుంటూ ఇక్కడకు వచ్చాను. 2029లో మళ్లీ చూసుకుందాం. మళ్లీ తొక్కకపోతే చూడండి. మీరు ఎట్లా గెలుస్తారో చూస్తాను'అని ఆవేశంగా ప్రకటించారు. బుధవా రం శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సమాధానమిస్తూ రెండున్నర గంటలకుపైగా సుదీర్ఘంగా సీఎం ప్రసంగించారు. 'ఇప్పటికైనా మీరు మర్యాదగా ఉండడం నేర్చుకుంటే మంచిది. కనీస మర్యాద దక్కుతుంది'అని హెచ్చరించారు. 2029 ఎన్నికలు కూడా కేవలం పాసింగ్ క్లౌడ్ మాత్రమే. 2034 వరకు ఈ ప్రభుత్వమే ఉంటుంది. అప్పటికే తెలంగాణ ఒక ట్రిలియన్ ఎకానమీగా ఎదుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారు'అని చెప్పారు. ప్రతిపక్ష సభ్యులు ఆరోపిస్తున్న హిల్ట్--పి, టీడీఆర్‌లకు సంబంధించి వారు లేఖ రాస్తే ఏ విచారణ కోరినా చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 'కొందరు తమను తాము రాజులుగా భావిస్తున్నారు. రాచరిక పోకడలతో ప్రజాతీర్పును అవమానిస్తున్నారు. వారసత్వ రాజకీయాలను నమ్ముకుని అధికారం దక్కలేదనే దుఃఖంతో ఆరోపణలు, దు?రష్ప్రచారంతో సభను తప్పుదోవ పట్టించారు. రాజులు పోయినా రాజ్యాలు పోయినా వారి పోకడలు మారలేదు. ప్రజాస్వామ్యంలో ప్రజలే రాజులుగా మారి తమ సేవకులను నియమించుకుంటారన్న విషయాన్ని ఇప్పటికైనా గ్రహిస్తే మంచిది'అని బీఆర్ఎస్ సభ్యులను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆదాయంపెంచాలి.. పేదలకు పంచాలి అనే పాలసీ తీసుకొస్తే కూడా అభినందించాలనే ఆలోచన ప్రతిపక్షాలకు రాకపోతే వారిని ఏమనాలని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. 'తెలంగాణ అభివృద్ధి, ప్రజల భవిష్యత్ పట్ల సభావేదిక నుంచి వివరించాను. అధికారం పోయిందనే బాధతో ఇది కొందరికి రుచించదు. వారు కక్కిన విషాన్ని శివుడి మాదిరిగా గొంతులోనే పెట్టుకుంటాను'అని అన్నారు. తమపై గత ప్రభుత్వం పదేళ్లలో రూ.8.11 లక్షల కోట్ల అప్పు భారాన్ని, దానికి 11 శాతం అధిక వడ్డీ మోపినందుకు, దానిని భరించడం వల్లనే తమ ప్రభుత్వానికి ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందన్నారు.

# తెలంగాణ బడ్జెట్ రూ.3,24,234 కోట్లు

తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. బడ్జెట్ అంటే కేవలం అంకెల చుట్టూ తిరిగే సంఖ్యల గారడీ కాదని.. వాస్తవాలకు దగ్గరగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా దీనిని రూపొందించామని అన్నారు. గొప్పల కోసం మేము ఎప్పుడూ అబద్ధాలు చెప్పబోమన్నారు. తమ ప్రభుత్వంలో సంక్షేమానికి, మహిళాభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఉంటుందని ఆయన వెల్లడించారు. మహిళా సాధికారత దిశగా కీలక కేటాయింపులు చేసినట్లు సూచించారు. రాష్ట్ర సంస్కృతిని కాపాడటంలో తమ ప్రభుత్వం ముందుంటుందని, గద్దర్ అవార్డుల ద్వారా కళాకారులను గౌరవించామని తెలిపారు. అలాగే మేడారం జాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహించామని గుర్తు చేశారు.రాష్ట్ర వార్షిక బడ్జెట్ రూ.3,24,234 కోట్లుని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అందులో రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లని, మూలధన వ్యయం రూ.47,267 కోట్లని తెలిపారు. ఇక రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లుగా ఉందని, వృద్ధి రేటు 10.20 శాతంగా ఉందన్నారు. జాతీయ వృద్ధి రేటు కంటే తెలంగాణ వృద్ధి రేటు 2.7శాతం ఎక్కువగా ఉందన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం 1.9 రెట్లు పెరిగిందని తెలపారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా పెట్టుకున్నామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ టార్గెట్ అని మల్లు భట్టి విక్రమార్క అన్నారు.హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ వద్ద కొత్తగా డా.బి.ఆర్ అంబేద్కర్ నాలెడ్జ్ టవర్‌ను నిర్మించబోతున్నట్లు ప్రభుత్వ ప్రకటించిది.ఇవాళ బడ్జెట్ స్పీచ్‌లో భట్టి విక్రమార్క ఈ విషయాన్ని స్పష్టం చేశారు. రూ.368 కోట్ల27 లక్షల అంచనా వ్యయంతో 910 ఎస్సీ కమ్యూనిటీ హాళ్లు/అంబేద్కర్ భవనాలు/ విగ్రహాలు మంజూరు చేశామని తెలిపారు. అలాగే నింబోలి అడ్డ కాచిగూడలో బాబూ జగ్జీవన్ రామ్ పేరుతో నూతన వసతి గృహాన్ని నిర్మిస్తారమని పేర్కొన్నారు. అంతరాలు లేని సమాజం కోసం మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సామాజిక న్యాయం చేయాలనేది మా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. వసతి పాఠశాలలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలుపై రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఇవాళ శాసనసభలో 2026-27 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన ప్రసంగంలో కీలక ప్రకటన చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేయడానికి మా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అన్నారు. మేము అధికారంలోకి వచ్చే సమయంలో 2023-24 ఆర్థిక సంవత్సరం నాటికి సబ్ ప్లాన్ చట్ట ప్రకారం ఖర్చు చేయాల్సిన నిధులలో ఎస్సీలకు చెందిన రూ.13 ,617 కోట్లు, ఎస్టీలకు చెందిన 1,317 కోట్లు కలిసి మొత్తం 14,934 కోట్లు ఖర్చు కాకుండా ఉందన్నారు. మా ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో చేసిన కేటాయింపులతో పాటు ఈ బకాయిలను కూడా అదనంగా కేటాయించామన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఈ క్యారీ ఫార్వర్డ్ చేయవలసిన నిధులు, ఎస్సీలకు రూ7,757 కోట్లు, ఎస్టీలకు రూ.1,754 కోట్లు ఖర్చు చేయవలసి ఉంది. వాటిని మేము 2026-27 ఆర్థిక సంవత్సరంలో కేటాయించాల్సిన మొత్తానికి అదనంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన బకాయిలను కూడా కేటాయిస్తున్నామన్నారు. తెలంగాణ శాసనసభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇవాళ ప్రవేశపెట్టారు.ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ రాష్ట్ర వార్షిక బడ్జెట్ రూ.3,24,234 కోట్లుగా ప్రకటించారు. కాగా బడ్జెట్ లో పేద, ధనిక, మధ్యతరగతి అని తేడా లేకుండా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకం అమలు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ఈ బీమా పొందనుంది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం 2026 జూన్ 2 నుంచి దీన్ని అమలు చేయనున్నట్టు భట్టి విక్రమార్క అసెంబ్లీలో వెల్లడించారు. కాగా దీనికి సంబంధించిన వివరాలు త్వరలోనే విడుదల చేస్తామని తెలియజేసారు.

శాఖల వారీగా కేటాయింపులు ఇలా..

పశు సంవర్ధక శాఖకు రూ.1,529 కోట్లు
విద్యుత్ శాఖకు రూ.21,285 కోట్లు
విద్యా శాఖకు రూ.26,674 కోట్లు
వైద్య, ఆరోగ్య శాఖకు రూ.13,679 కోట్లు
కార్మిక శాఖకు రూ.998 కోట్లు
మహిళా శిశు సంక్షేమ శాఖకు రూ.3,143 కోట్లు
ఎస్సీ సంక్షేమానికి రూ.11,784 కోట్లు
ఎస్టీ సంక్షేమానికి రూ.7,937 కోట్లు
బీసీ సంక్షేమానికి రూ.3,769 కోట్లు
రాజీవ్ యువ వికాసానికి రూ.6 వేల కోట్లు
గృహ నిర్మాణ శాఖకు రూ.7,430 కోట్లు
ఐటీ శాఖకు రూ.875 కోట్లు
పరిశ్రమల శాఖకు రూ.3,490 కోట్లు
చేనేత రంగానికి రూ.258 కోట్లు
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.33, 688 కోట్లు
నీటిపారుదల శాఖకు రూ.22, 615 కోట్లు
ఆర్ అండ్ బీ శాఖకు రూ.12,789 కోట్లు
న్యాయ శాఖకు రూ.2,367 కోట్లు
**H -Citi** పథకం కింద రూ.2,654 కోట్లు
పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.17,907 కోట్లు
హోం శాఖకు రూ.11,907 కోట్లు
గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం రూ.500 కోట్లు
పర్యాటక శాఖకు రూ.1,224 కోట్లుపార్టీని ఇబ్బందుల్లోకి నెట్టే ఇలాంటివారిని పార్టీ మోయాలా? అని ప్రశ్నించారు. క్రమశిక్షణ, విలువలు పాటించకుండా, వాటిని ఉల్లంఘించి రాజకీయాలు చేయాలనుకునేవారు ఎంతటివాళ్లైనా సరే ఉపేక్షించేది లేదన్నారు.ఎల్లప్పుడూ ప్రజల్లో ఉండే నాయకుడే సుదీర్ఘ రాజకీయాలు చేయగలరని సీఎం తెలిపారు. ఎమ్మెల్యేలు, కార్యకర్తలు ఇకపై ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని సూచించారు. మూడు నెలల్లో సుపరిపాలనతో పాజిటివ్ పర్సెప్షన్ మరింత పెరగాలని తెలిపారు. జిల్లాలోని ఎమ్మెల్యేల పనితీరుపై.. కచ్చితమైన డేటాతో సీఎం చంద్రబాబు నివేదికలు ఇచ్చారు. మైక్రోలెవల్లో వివిధ అంశాలపై తన అభిప్రాయాలను సీఎం వెల్లడించారు.

# ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లలో వెయ్యి కోట్ల స్కాం

హరీశ్‌రావు మండిపడ్డారు. వీటి టెండర్లలో రూ.1000 కోట్ల స్కాం జరిగిందని అన్నారు. ఇందులో బీజేపీ వారికి ఒకటి, రెండు ప్యాకేజీలు దక్కాయని తెలిపారు. సమయం వచ్చినప్పుడు ఆ వివరాలన్నీ బయటపెడతామని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 76 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు టెండర్లు పూర్తి చేయగా, అందులో ఒక్కటంటే ఒక్కటి కూడా బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలున్న 26 నియోజక వర్గాలకు ఇవ్వలేదని హరీశ్‌రావు తెలిపారు. కక్షపూరితంగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు స్కూళ్లు మంజూరు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు, అలాగే కొందరు బీజేపీ ఎమ్మెల్యేలకు మాత్రం స్కూళ్లు కేటాయించారని తెలిపారు.ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల టెండర్లలో భారీ అవినీతి జరుగుతోందని హరీశ్‌రావు అన్నారు. కాంట్రాక్టర్లు ఆర్గనైజ్డ్ రింగ్ గా అయ్యి పనులను పంచుకుంటున్నారని అన్నారు. 76 స్కూళ్లకు సంబంధించిన ప్రతి టెండర్ కి ఎక్సెస్ ధర కోట్ చేసి దక్కించుకున్నారని తెలిపారు. టెండర్లలో కనిష్టంగా 4.59% నుంచి గరిష్టంగా 4.96% ఎక్సెస్‌తో, నిబంధనల ప్రకారం 5% దాటకుండా పక్కా ప్లాన్‌తో కొల్లగొట్టారని విమర్శించారు. ఒక్కో స్కూలుకు రూ. 250 కోట్లు కేటాయించగా, అందులో సివిల్ వర్క్స్ కోసమే సుమారు రూ. 150 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారని చెప్పారు. 76 స్కూళ్లకు సంబంధించి ప్రభుత్వ అంచనా వ్యయం రూ. 10,199.54 కోట్లు కాగా, కాంట్రాక్టర్లు దాన్ని రూ. 10,693.55 కోట్ల ఎక్సెస్‌తో దక్కించుకున్నారని అన్నారు. అంటే కేవలం ఈ టెండర్ల ద్వారా సుమారు రూ. 494 కోట్లు ప్రజాధనాన్ని అదనంగా దోచిపెడుతున్నారని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ తో పాటు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నియోజకవర్గం మధిరల్లో అత్యధికంగా 4.95% ఎక్సెస్ ధరకు టెండర్లు కేటాయించడం పలు అనుమానాలకు కలిగిస్తున్నాయని హరీశ్‌రావు అన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నియోజకవర్గంలో 4.95 ఎక్సెస్.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గం హుజూర్ నగర్ లో 4.95 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గం హుస్నాబాద్ లో 4.95 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని.. మంత్రి జూపల్లి కృష్ణారావు నియోజకవర్గం కొల్లాపూర్ లో 4.77 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని చెప్పారు. మంత్రి కొండా సురేఖ నియోజకవర్గం వరంగల్ ఈస్ట్ లో 4.99 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారన్నారు. మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గం నల్గొండలో 4.87 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నియోజకవర్గం ఖమ్మంలో 4.95 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని తెలిపారు. మంత్రి సీతక్క నియోజవర్గం ములుగులో 4.95 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని పేర్కొన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ నియోజకవర్గం ఆంథోల్ లో 4.99 కు ఎక్సెస్ టెండర్ ఇచ్చారని.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నియోజకవర్గం వికారాబాద్ లో 4.89 కు ఎక్సెస్ టెండర్ ఇచ్చారని.. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నియోజకవర్గం మంథనిలో 4.89 కు ఎక్సెస్ టెండర్ ఇచ్చారని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి వాడుతున్న వాహనం ఖూా= కంపెనీ పేరు మీదనే ఉంటుందని హరీశ్‌రావు తెలిపారు. ఆశ్చర్యకరంగా ముఖ్యమంత్రి నియోజకవర్గంతో పాటు ఏకంగా 9 స్కూళ్ల టెండర్లను ఈ ప్రభుత్వం అదే ఖూా= సంస్థకు కట్టబెట్టిందని పేర్కొన్నారు. మంత్రుల నియోజకవర్గాల్లోనే ఎక్కువ ధరకు టెండర్లు ఖరారు కావడం ఈ కుంభకోణానికి నిదర్శనమని చెప్పారు.నాడు కేసీఆర్ పదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఏనాడూ రాజకీయ పక్షపాతం చూపలేదని గుర్తుచేశారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు సమానంగా ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. మిషన్ కాకతీయ మొదటి దశ నుంచే, మిషన్ భగీరథ, బీసీ,మైనార్టీ గురుకులాలు ఇలా ఏ పథకమైనా 119 నియోజకవర్గాలకు సమానంగా ఇచ్చారని అన్నారు మెడికల్ కాలేజీలను అన్ని జిల్లాలకు ఇస్తూ, నేటి కాంగ్రెస్ మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గానికి కూడా ఇచ్చామని తెలిపారుదళిత బంధు లాంటి గొప్ప పథకాన్ని ప్రతిపక్ష నేతగా ఉన్న భట్టి విక్రమార్క నియోజకవర్గమైన మధిర చింతకాని నుంచే పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఘనత కేసీఆది అని హరీశ్‌రావు కొనియాడారు. అభివృద్ధిని సమానంగా చూసిన బీఆర్ఎస్ ఎక్కడ? కేవలం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారన్న అక్కసుతో 26 నియోజకవర్గాలకు స్కూళ్లను ఆపేసిన మీరెక్కడ? అని ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణంలో జరిగిన ఈ వందల కోట్ల టెండర్ల కుంభకోణంపై శాసనసభలో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని అన్నారు.

# ఇచ్చిన హామీలన్ని నెరవేర్చేదాకా.. కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీస్తాం

హామీలన్నీ నెరవేర్చాల్సిందేనని స్పష్టం చేశారు.అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గన్‌పార్క్ నుంచి అసెంబ్లీకి ర్యాలీకి బయల్దేరి వచ్చారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యమని గ్యారంటీ కార్డులు ఇచ్చి భద్రం చేసుకోమన్నారని గుర్తుచేశారు. ఇంతవరకు ఒక్క గ్యారంటీని నెరవేర్చిందని లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజల తరఫున వృద్ధులు, వితంతువుల తరఫున బడ్జెట్ ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. రూ.2500 మహాలక్ష్మీ నిధులు ఎప్పుడిస్తారని నిలదీస్తామని తెలిపారు. కాంగ్రెస్ చెప్పిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు నీటిమూటలయ్యాయని విమర్శించారు.బడ్జెట్‌లో రైతులకు, బీసీలకు జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. సంక్రాంతి, ఉగాది గడిచినా రైతు భరోసా పడలేదని అన్నారు. ఉద్యోగాలపై బొంకుతున్న కాంగ్రెస్‌ను అసెంబ్లీలో నిలదీస్తామని తెలిపారు. హామీలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు.ప్రభుత్వంలో ఉన్న లోటుపాట్లతోపాటు పాలనా వైఫల్యాలు కొనసాగితే ప్రజల్లో అసంతృప్తి పెరిగి, ఈ ఏడాది ప్రతిపక్షానికి గణనీయంగా బలం చేకూరే అవకాశం ఉందని వేద పండితులు మృత్యుంజయశర్మ, ఫణీంద్రశర్మ వెల్లడించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే, ప్రత్యామ్నాయ శక్తిగా బీఆర్ఎస్ ఎదిగే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. పరాభవ నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ భవన్‌లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మృత్యుంజయశర్మ, ఫణీంద్రశర్మ పంచాంగ పఠనం చేశారు. విద్యావిధానంలో జరుగుతున్న మార్పులు... విద్యార్థులకు నష్టం కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకపోతే నిరుద్యోగం మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. విదేశీ శక్తుల కుట్రలను మన సైనికులు సమర్థవంతంగా ఎదుర్కొంటారని, ఇరుగు-పొరుగు దేశాలతో కొన్ని ఉద్రిక్తలు చోటు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ ఏడాది మంచి వర్షాలు కురిసే సూచనలున్నాయని, ధాన్యం, పత్తి, మక్క వంటి పంటలు బాగా పండే అవకాశం ఉందని, రైతుల ఆత్మహత్యలు తగ్గే సూచనలు ఉన్నాయని చెప్పారు. బంగారం, వెండి, ఆహార ధాన్యాల ధరలు పెరిగే అవకాశం ఉందని, కూరగాయల ధరలు కొంతవరకు తగ్గవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు బీఆర్ఎస్ నేతలు హాజరయ్యారులాకప్ నుంచి బయటకు తీసుకెళ్లారని తన రెండు కాళ్లు చీల్చి హింసించారని ఆయన పేర్కొన్నారు. తనను కస్టోడియల్ టార్చర్ చేశారని ఆరోపించారు. దీనిపై తాను న్యాయ పోరాటం చేయబోతున్నామని తెలిపారు. 5 ఏళ్ల ప్రభుత్వంలో పని చేసిన తనన్నే ఫిజికల్ హరాస్‌మెంట్ చేశారంటే, సామాన్యుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు.

# అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌ను ఈ దాడులు మరింతగా దెబ్బ తీస్తాయి'

దెబ్బ తీస్తాయి"అంటూ ఆందోళన వెలిబుచ్చింది. ఇరాన్‌లోని సౌత్ పార్స్ చమురు క్షేత్రాలపై ఇజ్రాయెల్ దాడి, ప్రతీకారంగా ఖతర్‌లోని ఎల్ఎన్‌జీ క్షేత్రం రస్ లఫాన్‌తో పాటు సౌదీ అరేబియాలో అతి పెద్ద చమురు క్షేత్రమైన ఆరాంకోపైనా ఇరాన్ దాడులు కలకలం రేపడం తెలిసిందే. ఇవి భారత్‌ను తీవ్రంగా కలచివేసినట్టు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. పౌర సదుపాయాలు, ఇంధన వనరులపై దాడులు కూడదని భారత్ ముందునుంచీ చెబుతూనే వస్తోందని గుర్తు చేశారు. వాటికి తక్షణం తెర దించాలని గురువారం మీడియా సమావేశంలో ఆయన సూచించారు. భారత ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో 40 శాతానికి పైగా ఖతర్ నుంచి వస్తుండటం తెలిసిందే. పశ్చిమాసియా తాజా పరిణామా లపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వెలిబుచ్చారు. ఈ విషయమై పలువురు దేశాధినేతలతో ఆయన వేర్వేరుగా సంభాషించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్, ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిఖ్, మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, జోర్డాన్ రాజు అబ్దుల్లా--2తో ఫోన్‌లో మాట్లాడారు. పశ్చిమాసియాలో తాజా పరిస్థితులను గురించి వారితో లోతుగా చర్చించారు. ఇంధన వ్యవస్థలపై దాడులు తీవ్రంగా గర్హనీయమన్నారు. ఉద్రిక్తతలకు తక్షణం తెర దించి శాంతి, సుస్థిరత పాదుగొల్పేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. హార్మూజ్ జలసంధి గుండా సురక్షిత నౌకాయాన్ని తక్షణం పునరుద్ధరించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. వీటన్నింటికీ దౌత్యం, మధ్యవర్తిత్వమే మార్గాలని స్పష్టం చేశారు. ఆ దిశగా జరిగే ప్రయత్నాలకు భారత్ అన్నివిధాలా మద్దతుగా నిలుస్తుందని మోదీ స్పష్టం చేశారు. అధినేతలతో చర్చలు ఫలప్రదంగా సాగినట్టు ఎక్స్ పోస్టుల్లో ఆయన వెల్లడించారు. పశ్చిమాసియా విషయమై ఆందోళనలతో వారంతా ఏకీభవించినట్టు తెలిపారు. "అబ్దుల్లా--2, తారిఖ్‌తో చర్చల సందర్భంగా జోర్డాన్, ఒమన్ ప్రజలకు ఈద్ శుభాకాంక్షలు తెలిపా. ఇంధన వనరులపై దాడులను ఖండించా"అని తెలిపారు. గత ఫిబ్రవరి 28న ఇరాన్‌పై ఇజ్రాయెల్--అమెరికా యుద్ధం మొదలైనప్పటి నుంచి ఒమన్, జోర్డాన్ అధినేతలతో మోదీ సంభాషించడం ఇది రెండోసారి.అణ్వాయుధాల వ్యాప్తికి, అధునాతన క్షిపణి వ్యవస్థల విస్తరణకు పాకిస్తాన్ గుట్టుచప్పుడు కాకుండా ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉందంటూ ఒక నివేదికలో అమెరికా నిఘా వర్గాలు వెలిబుచ్చిన ఆందోళనతో భారత్ ఏకీభవించింది. "ఇలాంటి వేషాలు పాక్‌కు కొత్త కాదు. ఆ దేశం నైజమే అంత" అంటూ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్ధీర్ జైస్వాల్ గురువారం ఎద్దేవా చేశారు. "ప్రపంచానికి పాక్ ఎంత ప్రమాదకరమో అందరికీ తెలుసు.

# 2,15,200 కోట్లతో జాగృతి ప్రజా బడ్జెట్

జాగృతి కార్యాలయం లో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారాయి. తన పోరాటం ఎవరితోనో కాదని.. "డాడీ (కేసీఆర్), మోడీ (పీఎం నరేంద్ర మోడీ), చిన్నమోడీ (కేటీఆర్)" లపైనేనని ఆమె సంచలన ప్రకటన చేశారు.బీఆర్ఎస్ పార్టీతో తనకు ఉన్న అంతర్గత విభేదాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్నట్టు కవిత మండిపడ్డారు. తన రాజకీయ ప్రయాణం స్వతంత్రంగా ఉంటుందని, ఎవరికీ అడ్వాంటేజ్‌గా మారబోనని ఆమె స్పష్టం చేశారు. "మంచి ముహూర్తం చూసుకుని పార్టీని ప్రారంభిస్తా.. అప్పుడే నా లక్ష్యాలను ప్రజల ముందు ఉంచుతాను" అని ఆమె అన్నారు.మరోవైపు, కొత్త పార్టీ రిజిస్ట్రేషన్‌లో జరుగుతున్న జాప్యంపై కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు నేడు సానుకూల తీర్పునిచ్చింది. 'తెలంగాణ ప్రజా జాగృతి' (ట్రాజీ) పేరుతో దాఖలైన దరఖాస్తుపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోర్టు ఆదేశించింది. దీంతో పార్టీ అధికారిక ప్రకటనకు ఉన్న సాంకేతిక అడ్డంకులు దాదాపు తొలగిపోయినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు.'నేను ఎవరితోనూ రాజీపడను.. ఆ అవసరం కూడా నాకు లేదు. నా పోరాటమంతా డాడీ (కేసీఆర్), మోడీ (ప్రధాని), చిన్నమోడీ (సీఎం రేవంత్‌రెడ్డి) పైనే" అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో గురువారం ఆమె మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడారు. తాను బీఆర్ఎస్‌కు దూరమైన తర్వాత నిజామాబాద్ జిల్లాలో ఆ పార్టీ పూర్తిగా నష్టపోయిందన్నారు. ఆదిలాబాద్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో జాగృతి పార్టీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. దక్షిణ తెలంగాణ, ఉత్తర తెలంగాణ అని కాదు.. చాలాచోట్ల నుంచి తనను ఎన్నికల్లో పోటీ చేయమంటున్నారని, ఇటీవల వనపర్తి నుంచి పోటీ చేయాలని జాగృతి కార్యకర్తలు కోరుతున్నారని తెలిపారు. అయితే, ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేయాలనే విషయాన్ని సమయానుగుణంగా నిర్ణయించుకుంటానని చెప్పారు. బీఆర్ఎస్‌తో తనకున్న విభేదాలను సీఎం రేవంత్‌రెడ్డి అవకాశంగా తీసుకుంటున్నార ని ఆరోపించారు. తనకు ఎటువంటి బేషజాలు లేవని, అందరినీ కలుపుకొనిపోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో విశారదన్, ప్రజా సంఘాలు, సీపీఎం, సీపీఐఎం ఎల్ న్యూడెమొక్రసీ పార్టీలతో కలిసి పోరాటం చేస్తామని వెల్లడించారు. సామాజిక తెలంగాణ ధ్యేయంతో.. సర్వోదయ రాష్ట్రం దిశగా ముందుకు వెళ్తున్నామని, ఇందుకోసం గాంధీజీ సర్వోదయ సిద్ధాంతాన్నిఅధ్యయనం చేస్తున్నానని చెప్పారు. మంచి ముహూర్తం చూసుకొని తన కొత్త పార్టీని త్వరలోనే ప్రకటిస్తానని వెల్లడించారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన యువతకు రాజకీయంగా అవకాశం కల్పిస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ ప్రభావం కచ్చితంగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. అయితే పార్టీ ప్రకటనకు ముందే... శ్రీరామనవమి తర్వాత పలువురు జాతీయ స్థాయి నేతలను కలవనున్నానని కవిత తెలిపారు.


# యువత ఆన్లైన్ బెట్టింగ్లకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


భగత్ సింగ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



సదాశివపేట **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 21- మార్చ్ -26:** స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 95 వ వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ను ఈరోజు సదాశిపేట డిగ్రీ కళాశాల మైదానంలో క్రికెట్ టోర్నమెంటును ప్రారంభిస్తున్నాను సదాశివపేట పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశం డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ ఆద్య హాస్పిటల్ డాక్టర్ హరీష్ రెడ్డి అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్నిపెంపొందిస్తాయి ఆత్మస్థైర్యాన్ని కొనసాగిస్తూ తమ యొక్క ప్రతిభను చాటాలి డివైఎఫ్ఐ యువజన సంగం ఇలాంటి కీడా పోటీలు యువకులకు నిర్వహిస్తున్నందుకు అభినందిస్తున్నాం యువత ఆన్లైన్ బెట్టింగ్లకు దూరంగా ఉండాలి సేవా దృక్పథం నీ అలవాటు చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం శ్రీకాంత్ డివైఎఫ్ఐ సదాశివపేట పట్టణ అధ్యక్షులు ఆర్గనైజర్ మహేష్ చిన్న సాయి వెంకట్ మహేష్ నవీన్ నయుం విక్రమ్ మిగతా టీములు క్రీడాకారులు పాల్గొన్నారు.

## సంఘూల పార్క్లో వెలుగాని లైట్లు, పర్యాటకులకు ఇబ్బందులు





గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 21- మార్చ్ -26:** జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని సంఘూల పార్క్లో లైట్లు వెలగకపోవడం వల్ల సందర్శకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయంత్రం సమయాల్లో పార్క్కు వచ్చే పర్యాటకులు చీకటిలో తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. లైటింగ్ సదుపాయం లేకపోవడంతో చిన్నపిల్లలకు విషపూరిత పురుగులు కరిచే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ అధికారులు తక్షణం చర్యలు తీసుకుని పార్క్లో లైట్లు మరమ్మతులు చేసి వెలిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## అల్లా దయతో ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురవాలి

పంటలు బాగా పండి ప్రజలు రైతులు సంతోషంగా జీవించాలి

గద్వాల శాసనసభ్యులు కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 21- మార్చ్ -26:** గద్వాల్ మండలం పరిధిలోని గోనుపాడు గ్రామంలో ఈద్గా దగ్గర ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు బాగా పండాలని, తద్వారా అన్ని వర్గాల ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో జీవించేలా అల్లాను ప్రార్థించాలని ముస్లిం సోదరులను కోరారు.తెలంగాణ రాష్ట్రం గద్వాల ప్రాంతంపై అల్లా దయ ఉండాలని ఆకాంక్షించారుకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ముస్లిం సోదరుల ఇంటింటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 21- మార్చ్ -26:** రంజాన్ పండుగ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో ముస్లిం సోదరుల ఇంటికి స్వయంగా వెళ్లి వారిని మర్యాద పూర్వకంగా పలకరించి పండుగ శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగ త్యాగం, సహనం, దానధర్మాల గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఉపవాస దీక్షల ద్వారా మనసును పవిత్రం చేసుకుని సమాజంలో ఐక్యత, సోదరభావంపెంపొందించుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యే ను కండువా, హిజాబ్ తో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే స్థానికులతో ఆప్యాయంగా ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ .వెంకటేశ్వర్లు, చింత సాయినాథ్ ,గోవర్ధన్ నాయక్, శ్రీధర్ రెడ్డి ,నాగేష్ , స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం సోదరులు, యువకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దేశం లోనే కాదు ప్రపంచంలో లోనే రిజర్వాయర్ లేకుండా ఉన్న లిఫ్ట్ తుమ్మిళ్ల

ఈ సారి బడ్జెట్ లో కూడా తుమ్మిళ్ల కు మొండి చేయి

లేని జూరాల పాకాల - ప్రాజెక్టు కు గత పుష్కర కాలం (12 సంవత్సరాలనుండి ) నిధులు

బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ౼.రామచంద్రారెడ్డి ధ్వజం



గద్వాల **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 21- మార్చ్ -26:** ఈరోజు అయిజ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిన్న రాష్ట్ర బడ్జెట్ లో అలంపూర్ నియోజకవర్గం లో ఉన్న తుమ్మిళ్ల అనుసంధానం ఐన మల్లమ్మ కుంట రిజర్వాయర్ పేరు ప్రస్తావన లేదు నిధులు లేవని ఇప్పటికి రైతులు గత 8 సంవత్సరాలనుండి కేవలం తుంగభద్ర నది లో నీరు ఉంటే నే లిఫ్ట్ ద్వారా వస్తున్నాయి అని పంట చివరి దశ లో ఉన్నపుడు నది ఎండి పోయి పంటలకు నీరు రాక పలు మార్లు ఎండి పోవడం జరిగింది అని దేశం లోనే కాదు ప్రపంచంలో లో ఎక్కడ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లేకుండా లిఫ్ట్ లు లేవు అని వారు అన్నారు అదేవిదంగా రాష్ట్ర లో జూరాల -పాకాల ప్రాజెక్టు లేనే లేదు అని కాని గత 12 సంవత్సరాలనుండి నిధులు ఇస్తున్నారు అని ఆ డబ్బులు ఎక్కడకు పోతున్నాయి అని అడిగారు వెంటనే తుమ్మిళ్ల ప్రాజెక్టు కు పూర్తిస్థాయి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో బీజేపీ ౼జ మోర్చా కార్యవర్గ సభ్యులు మాదన్న, నాయకులు లక్ష్మణ్ గౌడ్, నర్సింహా, రాజశేఖర్,భీమన్న, శ్రీకాంత్, వర్మ చారి తదితరులు పాలుగోన్నారు

## కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభం



సదాశివపేట **హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 21- మార్చ్ -26:** సదాశివపేట మండలంలోని నాగ్సన్ పల్లి గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ తరగతులు గ్రామ సర్పంచ్ కాశీపురం రవికుమార్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ మహిళలు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వయం ఉపాధితో మహిళలు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రశాంత్ నాయకులు రవి,శివకుమార్ ఆంజనేయులు గౌడ్, సుధాకర్, నరసింహులు, జగదీశ్వర్, నరసింహ గౌడ్, జిల్లా ట్రైనర్ శ్రీదేవి, ప్రియాంక , గ్రామ సీఏ అండాలు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 2026 మార్చి 24,25వ తేదీలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం( ఏ ఐ పి కే ఎం ఎస్ ) రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

పేర్ల నాగయ్య ఏఐపీకే ఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు



తిరుమలగిరి **మార్చి 21 స్ఫూర్తి న్యూస్:** మార్చ్ 24, 25 తేదీలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ పేర్ల నాగయ్య వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈరోజు తుంగతుర్తి మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించి ఆయన మాట్లాడినారు ఈ సందర్భంగా కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన ఈనాడు భారతదేశంలోని వ్యవసాయ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన చెందారు. గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ కార్మికులకు అంతో ఇంతో ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆయన దుయ్యబట్టినారు. దేశవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ కార్మికులు సంవత్సరంలో కనీసం 210 పని దినాలు కల్పించాలని, రోజుకు కనీస వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తుంటే, మోడీ ప్రభుత్వం చట్టాన్ని సవరించే పేరు తోటి, ఉపాధి హామీ పథకంలో కేంద్ర వాటాను తగ్గించి రాష్ట్రాలపై అదనపు భారం మోపి, ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఓడించాలని ఆయన వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఎన్నికల హామీల లో ప్రతి వ్యవసాయ కార్మికునికి నెలకు వెయ్యి రూపాయల చొప్పున 12 వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తామని చెప్పి, ఈనాటికి అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి వ్యవసాయ కార్మికునికి ప్రభుత్వం ఇస్తాను అన్న 12000 కాకుండా సంవత్సరానికి 24 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసినారు. వ్యవసాయ కార్మికులకు భీమా వర్తింప చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరినారు. ఉపాధి హామీ పని ప్రదేశాలలో కార్మికులకు భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. దేశంలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని రూపొందించుకొనుట కోసం ఈ నెల 24,25వ తేదీలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం తన రాష్ట్ర ప్రథమ మహాసభలను జరుపుకుంటుందని, ఆ సభలను వ్యవసాయ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఏర్పుల లక్ష్మన్న నాయకులు ఎర్ర సాని అంజయ్య, వేర్పుల ప్రశాంత్, వేర్పుల నాగయ్య, దొంతమల నరసయ్య, ఎన్నమల బిక్షం, కమటం పున్నయ్య, దొంతమల అలీసమ్మ, వేర్పుల మల్లయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో మైనార్టీల జీవితా ల్లో వెలుగులు

ముస్లిం సోదరుల సంక్షేమానికి పెద్దపీట

కేసీఆర్ నిఖార్సైన హిందువు, సకల మతాలకు బంధువు

కేసీఆర్ పాలనలో వెల్లివిరిసిన మత సామరస్యం

రేవంత్ రెడ్డి పాలనలో మైనార్టీలకు చీకటి రోజులు

ఆర్మూర్ లో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి





ఆర్మూర్, **మార్చి 21 స్ఫూర్తి న్యూస్:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మైనార్టీల జీవితాల్లో వెలుగులు నింపేలా నిధుల కేటాయింపులు జరిగాయని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలో శనివారం ఘనంగా జరిగిన రంజాన్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈద్గాలో జీవన్ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం 10 వ వార్డు కౌన్సిలర్ తో పాటు 17 వ వార్డు కౌన్సిలర్ నాదీమ్, 28 వ వార్డు కౌన్సిలర్ అజీమ్ , 18 వ వార్డు ఇంచార్జి మొయినుద్దీన్ ,16 వ వార్డు ఇంచార్జి తహసీమ్ , ఒకటవ వార్డు ఇంచార్జి అంజాద్ నివాసాలకు వెళ్ళి రంజన్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరుల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దని స్పష్టం చేశారు.కేసీఆర్ నిఖార్సైన హిందువు అని, అదే సమయంలో ఆయన సకల మతాలకు బంధువు అని జీవన్ రెడ్డి అభివర్ణించారు. కేసీఆర్ పాలనలో మత సామరస్యం వెల్లివిరిసిందన్నారు. బీ ఆర్ఎస్ పక్కా లౌకికవాద పార్టీ అని ఆయన పేర్కొంటూరేవంత్ రెడ్డి పాలనలో మైనార్టీలకు చీకటి రోజులు వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన షాదీ ముబారక్ సాయం రూ.లక్షకు తోడు తులం బంగారం కలిపి ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పిన ముఖ్యమంత్రి కనీసం షాదీ ముబారక్ ఇవ్వడానికి కూడా తటపటాయిస్తున్నారని ఆయన విమర్శించారు. మైనారిటీ యువతకు, మహిళలకు సబ్సిడీ రుణాలు ఇచ్చేందుకు రూ.1000 కోట్లు కేటాయిస్తామని మాయమాటలు చెప్పి వెయ్యి కాదు కదా, కనీసం రూ.10 కోట్లు కూడా కేటాయించలేదని మండిపడ్డారు. తెలంగాణలో అధికారం చేజిక్కించు కోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ 2023 నవంబర్ 9న హైదరాబాద్ వేదికగా హంగూ ఆర్భాటాల మధ్య మైనారిటీ డిక్లరేషన్‌ను ప్రకటించిందని, తాము అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీల మాదిరిగా మైనారిటీలకూ సబ్‌ప్లాన్ ఏర్పాటుచేసి ఏటా బడ్జెట్‌లో రూ.4,000 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని జీవన్ రెడ్డి గుర్తు చేస్తూ ఏ ఒక్క హామీనైనా అమలు చేశారా? అని నిలదీశారు. ఆరు నెలలలోపు కులగణన చేపట్టి విద్య, ఉద్యోగాల్లో మైనారిటీలకు న్యాయంగా దక్కాల్సిన రిజర్వేషన్లు కల్పిస్తామని చేసిన వాగ్దానం ఏమైందన్నారు. 'అబ్దుల్ కలాం తోఫా- ఏ- తలీం' పేరిట ఎంఫిల్ పూర్తిచేసిన మైనారిటీ విద్యార్థులకు రూ.5 లక్షలు, పీహెచ్‌డీ, పీజీ చేసిన వారికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నీటి మూట అయిందన్నారు. ఇమామ్, మౌజమ్‌లకు నెల నెలా రూ.10 నుంచి 12 వేల చొప్పున గౌరవ వేతనం ఇస్తామని హామీని తుంగలో తొక్కారని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో మైనారిటీలకు కేసీఆర్ పెద్దపీట వేశారని, 2014-18 వరకు మొదటి పర్యాయంలో మైనారిటీ నేత మహమూద్ అలీని ఎమ్మెల్సీ చేసి, ఉప ముఖ్యమంత్రిగా ప్రభుత్వంలో కీలక బాధ్యతలు అప్పగించారని, ఆ తర్వాత 2018లో బీఆర్ఎస్ రెండో పర్యాయం అధికారంలోకి వచ్చాక కేసీఆర్‌తో పాటు ఏకైక మంత్రిగా మహమూద్ అలీ మాత్రమే ప్రమాణ స్వీకారం చేశారని, మరోసారి మైనారిటీలకు గౌరవం ఇస్తూ ఎంతో కీలకమైన హోం మంత్రిత్వ శాఖను మహమూద్ అలీకి అప్పగించారని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలు అమలు కాగా, ఇప్పుడు కనీసం షాదీ ముబారక్ చెక్కులు కూడా అందడం లేదన్నారు. ఫుడ్ పాయిజన్ కారణంగా మైనారిటీ విద్యార్థులు దవాఖానాల పాలవుతున్నారన్నారు. ఓవర్సీస్ స్కాలర్ షిప్ రాకపోవడంతో విదేశాల్లో మైనారిటీ విద్యార్థులు అరిగోస పడుతున్నా రన్నారు. ఆర్ఎస్ఎస్ మూలాలున్న సీఎం రేవంత్ ఉద్దేశపూర్వకంగానే మైనారిటీలను విస్మరిస్తున్నారని జీవన్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ ఇచ్చిన రంజాన్ తోఫాను సీఎం రేవంత్ పేదలకు దూరం చేశారన్నారు. రేవంత్ పాలనలో పేద ముస్లింలకు ఈద్ జరుపు కొనేందుకు కూడా స్తోమత లేకుండా పోయిందన్నారు. మైనారిటీల పార్టీగా గొప్పలు చెప్పుకొనే కాంగ్రెస్ కుప్పలు తెప్పలుగా వాగ్దానాలు చేసి మైనారిటీలను మురిపించి, మసిపూసి మారేడుగాయ చేసి అధికారంలోకి వచ్చిందే కానీ మైనారిటీలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆయన నిప్పులు చెరిగారు. ఇప్పటికైనా రేవంత్ కండ్లు తెరిచి మైనారిటీ సంక్షేమంపై దృష్టిపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న కాలంలో మైనారిటీలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయమని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

# జిల్లాడీపీఆర్ఓ కార్యాలయం వివాదాల గూటిగా మారిందా?

అక్రీడిటేషన్ కార్డుల జారీ నుంచి కాంట్రాక్టర్ల డిమాండ్ల వరకూ వరుస ఆరోపణలతో ప్రశ్నార్థక పాలన...

జిల్లా స్టాఫ్ **మార్చి 21 స్ఫూర్తి న్యూస్:** నిజామాబాద్ జిల్లా డీపీఆర్ఓ (జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీస్) కార్యాలయం ఇటీవల వరుస వివాదాలతో వార్తల్లో నిలుస్తోంది. ఒక ప్రజా సంబంధాల విభాగంగా, కాగ ప్రజలకు, మీడియా కు, వారధిగా ఉండాల్సిన ఈ కార్యాలయం, ఇప్పుడు అవకతవకలు, అస్తవ్యస్త అవినీతి ఆరోపణలతో ప్రశ్నల వర్షానికి కేంద్రంగా మారింది.

### అక్రీడిటేషన్ కార్డుల జారీలో భారీ అవకతవకల ఆరోపణలు...

ఇటీవల అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో భారీ అవకతవకలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. స్థానిక మీడియా వర్గాలు, పాత్రికేయ సంఘాల సమాచారం ప్రకారం, ఈ ప్రక్రియలో కోటిన్నర రూపాయల వరకు అక్రమ లావాదేవీలు జరిగాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అధికారిక విచారణ జరగకపోయినా, ఈ ఆరోపణలు ప్రజల్లో తీవ్రమైన అనుమానాలను రేకెత్తిస్తున్నాయి.

### బదిలీలు లేకుండా సంవత్సరాలుగా అదే సిబ్బంది?

డీపీఆర్ఓ కార్యాలయంలో కొన్ని సంవత్సరాలుగా అదే సిబ్బంది కొనసాగుతుండటం మరో ప్రధాన విమర్శ దారితీస్తుంది. సాధారణంగా పరిపాలనా పారదర్శకత కోసం కాలానుగుణంగా బదిలీలు అవసరం అయినప్పటికీ, ఇక్కడ ఆ ప్రక్రియ అమలు కావడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీని వల్ల అంతర్గతంగా అక్రమాలకు అవకాశం ఏర్పడుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

### కాంట్రాక్టర్ నుంచి రూ.2 లక్షల డిమాండ్?

తాజాగా మరో సంచలన ఆరోపణ బయటకు వచ్చింది. ఒక కాంట్రాక్టర్ వద్ద నుంచి రూ.2 లక్షలు డిమాండ్ చేశారన్న విషయం జిల్లా స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించినప్పటికీ, ఇటీవల బదిలీపై వెళ్లిన గత కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి స్పందించలేదన్న సమాచారం బయటకు వచ్చింది.

### 'అన్నీ బయటకు రాకపోవడానికి కారణం ఎవరు?'

ఈ స్థాయిలో ఆరోపణలు ఉన్నప్పటికీ, అవి బహిరంగంగా పెద్ద ఎత్తున బయటకు రాకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, కలెక్టర్,సీసీ,మహేష్ (సివిల్ సప్లై శాఖ నుంచి వచ్చినవారు) ప్రతి అంశంలోనూ పాత్ర ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఇవన్నీ ఆరోపణలే తప్ప, అధికారికంగా ఇప్పటివరకు నిర్ధారణ కాలేదు.

### కొత్త కలెక్టర్‌తో అయినా మార్పు వస్తుందా?

జిల్లాకు నూతనంగా వచ్చిన కలెక్టర్ పాలనను గాడిలో పెడతారా? డీపీఆర్ఓ కార్యాలయంపై సమగ్ర విచారణకు ఆదేశిస్తారా? అన్నది ఇప్పుడు జిల్లా ప్రజల, మీడియా వర్గాల ముందున్న కీలక ప్రశ్న, ప్రక్షాళన అవసరమన్న డిమాండ్ రోజు రోజుకు బలపడుతోంది.

### సమయపాలన శూన్యం?

డీపీఆర్ఓ కార్యాలయంలో సమయపాలన పాటించడంలేదన్న విమర్శలు సర్వసాధారణంగా వినిపిస్తున్నాయి. కార్యాలయ పనితీరు, ఫైళ్ల నిర్వహణ, ప్రజలకు స్పందన, అన్నింటిలోనూ నిర్లక్ష్య ధోరణి ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### అవుట్‌సోర్సింగ్ నియామకాలపై అనుమానాలు...

జావీద్ అనే వ్యక్తికి అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన అవకాశం ఇచ్చారన్న అంశం కూడా చర్చకు దారి తీస్తోంది. సరైన అర్హతలు లేకుండా అనేక మంది కార్యాలయంలో పనిచేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇది ప్రభుత్వ నియామక నిబంధనలకు విరుద్ధమా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### ప్రజల డిమాండ్

ఈ అన్ని ఆరోపణల నేపథ్యంలో, డీపీఆర్ఓను వెంటనే సస్పెండ్ చేసి, స్వతంత్ర విచారణ జరపాలని స్థానికులు, సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజా ధనంతో నడిచే కార్యాలయం ప్రజల విశ్వాసాన్ని కోల్పోతే, దాని ప్రభావం మొత్తం పరిపాలనపై పడుతుందన్నది వారి వాదన.నిజామాబాద్ డీపీఆర్ఓ కార్యాలయం చుట్టూ నెలకొన్న వివాదాలు నిజమా? అన్నది తేలాలంటే నిష్పక్షపాత విచారణ ఒక్కటే మార్గం. నూతనంగా జిల్లాకు వచ్చిన కలెక్టర్ ఆధ్వర్యంలో అయినా పరిపాలన పారదర్శకంగా మారుతుందా? లేక ఈ వివాదాలు ఇలాగే మునుముందు కొనసాగనున్నాయా ? అన్నది చర్చనీయాంశంగా మారడమే కాకుండా, కాలమే నిర్ణయించాలి. నిర్ణయిస్తుందని భావన వ్యక్తం చేస్తు చూడాల్సిందేనని పలువురు పేర్కొంటున్నారు.

# టిటిడి ఆలయాలను అత్యంత ఆధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలి -- సీఎం నారా చంద్రబాబు నాయుడు

తిరుమల, **మార్చి 21 స్ఫూర్తి న్యూస్:** టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న ఆలయాలను అత్యంత ఆధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సూచించారు. శనివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా గుర్తించి వెంటనే పరిష్కారం చూపే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించిన సమయం నుంచి శ్రీవారి దర్శనం పూర్తి చేసి తిరుగు ప్రయాణం అయ్యే వరకు వారికి అందుతున్న సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలని చెప్పారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే చర్యలను అరికట్టేందుకు అత్యాధునిక సీసీ కెమెరాలు, ఫేసియల్ రికగ్నిషన్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇప్పటికే ఈ వ్యవస్థను ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. తిరుమలలో భవిష్యత్తులో కాలుష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని, మరిన్ని ఆలయాల నిర్మాణం ద్వారా భక్తి భావాన్ని పెంపొందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం పేర్కొన్నారు. అన్నదానం, ప్రాణదానం పథకాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, ప్రాణదానం సేవలను విస్తరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. శ్రీవారి సేవలో పాల్గొనే సేవకులకు వారి నైపుణ్యానికి తగ్గట్లుగా శిక్షణ ఇచ్చి, వారి సేవలను టిటిడి పరిధిలోని అన్ని ఆలయాల్లో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా, టిటిడిలో అమలు చేస్తున్న విధానాలు దేశంలోని ఇతర ఆలయాలకు మరింత మార్గదర్శకాలుగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ద్వారా క్యూలైన్ మేనేజ్మెంట్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. అంతకుముందు కమాండ్ కంట్రోల్ సెంటర్ సేవలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా భక్తుల రద్దీని ముందుగానే అంచనా వేసి, వనరులను సమర్థవంతంగా వినియోగించే విధంగా చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు. లడ్డూల తయారీ, విక్రయాలు,
నిల్వ వంటి అంశాలను కూడా సమగ్రంగా పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.పలువురు ఎన్ ఆర్ ఐ దాతల సహకారంతో కార్యా ఫౌండేషన్ ద్వారా కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలను అమెరికాలోని దాత శ్రీ వేజేండ్ల జయప్రసాద్ వర్చువల్ ద్వారా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ ప్రద్యుమ్న, అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరి, ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, సివిఎస్వో శ్రీ కె. వి మురళీ కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే జారీ చేయబడింది.



# ఉస్తాద్ షూటింగ్.. గొడవేంటి?

**అదే సమయంలో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ జరుగుతున్న అన్నపూర్ణ స్టూడియోస్ వద్ద నేడు ఉదయం వాగ్వాదం చోటు చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి.**

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. రాజకీయ కార్యకలాపాల్లో బిజీగా ఉన్నా.. తాను ఇప్పటికే ఓకే చెప్పిన సినిమాలను కంప్లీట్ చేస్తున్న విషయం తెలిసిందే. రీసెంట్ గా హరిహర వీరమల్లు మూవీ రిలీజ్ కాగా.. ఆ తర్వాత ఓజీని పూర్తి చేశారు. మరికొద్ది రోజుల్లో ఆ సినిమా విడుదల అవ్వనుండగా.. ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ షూట్ లో పాల్గొంటున్నారు. స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఆ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తుండగా.. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోస్ లో ఇప్పుడు షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు మేకర్స్. కన్నడ సూపర్ హిట్ హారర్ మూవీ.. తెలుగు ట్రైలర్ చూశారా? అదే సమయంలో ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ జరుగుతున్న అన్నపూర్ణ స్టూడియోస్ వద్ద నేడు ఉదయం వాగ్వాదం చోటు చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. పలువురు ఫిలిం ఫెడరేషన్ నాయకులు అక్కడ నిరసన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సమాచారం. అయితే ఫిలిం ఫెడరేషన్ నాయకులు నేటి నుంచి బంద్ కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. సినీ కార్మికులను ఇవాళ్టి నుంచి షూటింగ్స్ కు వెళ్లొద్దని, 30 శాతం వేతనాలు పెంచితే తప్ప షూటింగ్స్ కి వెళ్లొద్దని తెలిపింది. వేతనాలు పెంచాలన్న డిమాండ్ కు సరైన స్పందన లేకపోవడంతో ఆ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటన విడుదల చేసింది. టాలీవుడ్ లో సమ్మె.. ఆ బడా సినిమాలపై ఎఫెక్ట్ తప్పదా? అదే సమయంలో షూటింగ్ కు బ్రేక్ ఇవ్వడానికి ఇష్టపడని ఉస్తాద్ మేకర్స్.. చెన్నై, ముంబయి సహా పలు ప్రాంతాల నుంచి సినీ కార్మికులను తెప్పించుకుని చిత్రీకరణ జరుపుతున్నారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఫిలిం ఫెడరేషన్ నాయకులు అక్కడికి చేరుకుని నిరసన తెలపడంతో మేకర్స్ తో వాగ్వాదం జరిగిందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఆ సమయంలో పవన్ సెట్స్ లో ఉన్నారో లేదో క్లారిటీ లేదు. కానీ ఫిలిం ఫెడరేషన్ నాయకులు మాత్రం పవన్ ను కలుస్తామని నినదించినట్లు తెలుస్తోంది. తమ కష్టం పవన్ కు తెలుసని, అందుకే కలుస్తామని అన్నారని సమాచారం. ఇందులో నిజమెంత ఉందో మాత్రం తెలియదు. కానీ సోషల్ మీడియా, సినీ వర్గాల్లో ఫుల్ గా ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి.

## సోషల్ మీడియాని షేక్ చేసిన వైరల్ వయ్యారి వీడియో సాంగ్ విడుదల..ఫుల్ సాంగ్ చూసేయండి..!



ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాని బాగా ఊపేసిన సాంగ్ వైరల్ వయ్యారి. 'వైరల్ వయ్యారి నేనే.. వయసొచ్చిన అణుబాంబును' అనే పాటని ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్‌లలో చిన్నా-పెద్దా అనే తేడా లేకుండా ప్రతి వయస్సు వారు తమదైన స్టైల్లో డ్యాన్స్‌లు చేస్తూ అలరించారు. ఇటీవలే కర్ణాటకకు చెందిన ఓ విద్యార్థిని ఈ పాటకు అదిరిపోయే డ్యాన్స్ చేసి హీరో మనసు గెలుచుకుంది. చిన్నారి డ్యాన్స్ చూసి ఆకర్షితులైన కిరీటి, తన సోషల్ మీడియా ఖాతాలో ఈ వీడియోను షేర్ చేస్తూ చిన్నారిని మెచ్చుకున్నారు. అంతేకాదు, ఆమెకు ఒక చిన్న కానుక కూడా అందించారు. ఇటీవలి కాలంలో ప్రేక్షకులను ఉర్రూతలూగించిన పాటల్లో వైరల్ వయ్యారి సాంగ్ ముందు వరుసలో నిలిచింది . కిరీటి, శ్రీలీల జంటగా నటించిన జూనియర్ సినిమాలోని ఈ పాటకు యూట్యూబ్‌లోనూ, సోషల్ మీడియాలోనూ విపరీతమైన క్రేజ్ దక్కింది. దేవిశ్రీ ప్రసాద్ ఇచ్చిన ఉత్సాహభరితమైన ట్యూన్స్‌కు కిరీటి, శ్రీలీల డ్యాన్స్ స్టెప్పులు పర్ఫెక్ట్ మాస్‌తో మేళవించడంతో ఈ సాంగ్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇప్పటికే లిరికల్ వర్షన్ అభిమానుల్ని ఊపేసింది. ఇప్పుడు తాజాగా ఫుల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇప్పుడు ఈ వీడియో కూడా నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. మీరు ఈ వీడియోపై ఓ లుక్కేయండి. జూనియర్ సినిమా విషయానికి వస్తే.. ప్రముఖ రాజకీయ నాయకుడు, మాజీ మంత్రి గాలి జనార్ధన రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి హీరోగా పరిచయం అయిన ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటించింది. రాధాకృష్ణ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రం జులై 18న తెలుగు, కన్నడ భాషలలో విడుదలైంది. ఈ సినిమా మంచి వసూళ్లు సాధించింది. ముఖ్యంగా 'వైరల్ వయ్యారి' పాటకు యువత విపరీతంగా స్పందిస్తోంది. శ్రీలీల ఎనర్జిటిక్ డ్యాన్స్ మూమెంట్స్, కిరీటి స్టెప్పులకు అభిమానులు ఫిదా అయ్యారు.

# ఘాటిపై క్రేజీ అప్‌డేట్ ఇచ్చిన మేకర్స్ ఆ రోజు నుండే పాలన ప్రారంభం




టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ అనుష్క శెట్టి. హీరోల సరసన నటిస్తూనే లేడి ఓరియెంటెడ్ చిత్రాలలో తన దైన నటతో ఎంతగానో అలరించింది. బాహుబలితో అనుష్కకి మంచి స్టార్‌డమ్ దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కించుకుంది. కాని ఆ తర్వాత సినిమాల సంఖ్య తగ్గించింది.అడపాదడపా సినిమాలు చేస్తూ ప్రేక్షకులని అలరించే ప్రయత్నం చేస్తుంది. ఇప్పుడు అనుష్క చేస్తున్న తాజా చిత్రం ఘాటీ. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ప్రారంభ దశ నుంచే మంచి హైప్ క్రియేట్ చేసుకుంది. 'వేదం', 'కంచె', 'గౌతమిపుత్ర శాతకర్ణి' లాంటి సినిమాలతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న క్రిష్ %-% అనుష్క కలయికపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ సమర్పణలో , రాజీవ్ రెడ్డి మరియు సాయిబాబా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, పోస్టర్స్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. 'ఘాటీ'ను మొదట ఏప్రిల్ 18 న విడుదల చేయాలని మేకర్స్ ప్రణాళిక వేసినప్పటికీ, షూటింగ్ ఆలస్యం కారణంగా అప్పటికి విడుదల కాలేకపోయింది. తదుపరి, జులై 11 న సినిమా విడుదల చేస్తామని అధికారికంగా ప్రకటించారు. షూటింగ్ పూర్తవడం, ప్రచార కార్యక్రమాలు మొదలవడం చూసి అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. సీజీ (కంప్యూటర్ గ్రాఫిక్స్) పనులు పూర్తి కాకపోవడంతో మళ్లీ వాయిదా పడింది. అయితే సినిమా విజువల్ స్టాండర్డ్స్‌ను అత్యున్నతంగా చూపించాలన్న ఉద్దేశంతో నాణ్యతపై రాజీ పడకుండా గ్రాఫిక్స్ పనులను జాగ్రత్తగా పూర్తిచేస్తున్నామని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి.తాజాగా ఘాటీ మేకర్స్ గుడ్ న్యూస్ ప్రకటించారు. ఈ సినిమాకి సంబంధించిన రిలీజ్ తేది, ట్రైలర్ ఆగస్ట్ 6 బుధవారం ప్రకటించనున్నట్లు తెలియజేశారు. మీ నిరీక్షణ ముగించే సమయం ఆసన్నమైంది. త్వరలో ఆమె పాలన ప్రారంభం అవుతుందంటూ తెలియజేశారు. ఈ పోస్ట్ చూసిన నెటిజన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అనుష్క మళ్లీ మ్యాజిక్ చేస్తుందా? క్రిష్ చూపించే విజువల్ ఎక్స్‌పీరియెన్స్ ఎలా ఉంటుందో త్వరలోనే తెలుస్తుంది.




## వంద కోట్ల మార్క్‌ని అవలీలగా దాటేసిన యానిమేటెడ్ మూవీ.. మహావతార్ నరసింహాకి కలెక్షన్ల వర్షం

ఒక సినిమా విజయం సాధించాలంటే భారీ బడ్జెట్, స్టార్ హీరోలు, రొంటిక్ సీన్లు, ఐటెం పాటలు అవసరం లేదని 'మహావతార్ నరసింహ' యానిమేషన్ చిత్రంతో రుజువైంది. స్టార్ కాస్టింగ్ లేని ఈ సినిమా ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుంది.. రొటీన్ కమర్షియల్ ఫార్ములాలకు దూరంగా, కథకే ప్రధానంగా నిలిచిన ఈ చిత్రం భారత బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోంది. హోంబలే ఫిల్మ్స్ (కేజీఎఫ్, కాంతార, సలార్ ఫేమ్) మరియు క్లీమ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా రూపొందించిన ఈ చిత్రం, జూలై 25న దేశవ్యాప్తంగా పరిమిత థియేటర్లలో విడుదలైంది. ఇప్పటికీ ప్రేక్షకుల నుంచి భారీ ఆదరణ లభిస్తోంది. దేవతల రాక్షసుల మధ్య మహా సంగ్రామాన్ని ఆధారంగా తీసుకొని, ప్రహ్లాదుని చరిత్ర, హిరణ్యకశిపుడితో విష్ణువు రూపమైన నరసింహుడు పోరాటం వంటి పౌరాణిక అంశాల ఆధారంగా ఈ చిత్రాన్ని దర్శకుడు అశ్విన్ కుమార్ తెరకెక్కించారు. ?15 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం తొలి రోజు ?1.75 కోట్లు మాత్రమే వసూలు చేసింది. కానీ మౌత్ టాక్ బలంగా ఉండటంతో కలెక్షన్లు భారీగా పెరిగాయి.10 రోజులకు గాను ?105 కోట్లు వసూలు చేసి భారత చరిత్రలో అత్యధికంగా వసూలు చేసిన యానిమేటెడ్ సినిమాగా నిలిచింది. 'మహావతార్ నరసింహ' విజయం ద్వారా మరోపక్క పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమాకు గట్టి ఎదురుదెబ్బ తగిలిందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. హిందూ సంస్థలు, స్వామీజీలు కూడా ఈ చిత్రాన్ని స్వయంగా ప్రమోట్ చేయడమే కాక, ప్రత్యేక ప్రదర్శనలకు హాజరవుతున్నారు. హైదరాబాద్‌లో 200 మంది స్వామీజీలు కలిసి ఓ థియేటర్‌లో ఈ సినిమా ప్రత్యేకంగా వీక్షించడం, ఈ చిత్రం ప్రాచుర్యం ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తుంది. ఈ విజయం 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'పై భారీ అంచనాలను నెలకొల్పుతోంది. రాబోయే రోజుల్లో మరిన్ని పౌరాణిక కథల ఆధారంగా యానిమేషన్ సినిమాలు వెలుగు చూడబోతున్నాయి. రానున్న రోజులలో మరిన్ని భారతీయ యానిమేషన్ సినిమాలకు దారి తీసే మార్గదర్శక చిత్రంగా మహావతార్ నరసింహ నిలవబోతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మహేష్ బర్త్‌డేకి సర్‌ప్రైజ్ లేనట్టేనా.. రాజమౌళి ప్లాన్ ఏంటి?



దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి , సూపర్‌స్టార్ మహేశ్ బాబు కలయికలో తెరకెక్కుతున్న %నాబీదీ%29పై ఇప్పటికే ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. 2027లో విడుదల కానున్న ఈ పాన్-వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ మూవీకి సంబంధించి ప్రతీ అంశం గోప్యంగానే ఉంటుంది.గత కొద్ది రోజులుగా మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈసారి మహేశ్ బాబు పుట్టినరోజు (ఆగస్ట్ 9) సందర్భంగా చిత్రానికి సంబంధించి ఎలాంటి టీజర్, మోషన్ పోస్టర్ విడుదల చేయకపోవడం ఆయన ఫ్యాన్స్‌ను కొంత నిరాశకు గురిచేసింది. సాధారణంగా హీరోల బర్త్‌డే సందర్భంగా చిన్న అప్డేట్ అయినా ఇచ్చే ట్రెండ్‌ను రాజమౌళి ఈసారి పక్కన పెట్టారు. ట్రెడిషనల్ ప్రమోషన్ పద్ధతులకు రాజమౌళి గుడ్‌బై చెప్పినట్టు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సక్సెస్ సాధించిన తర్వాత, రాజమౌళి ఫోకస్ అంతర్జాతీయ మార్కెట్‌పైనే ఉంది. అదే దిశగా కూడా ఒక గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపొందుతుంది. ఇందులో మహేశ్ బాబుతో పాటు బాలీవుడ్ స్టార్ ప్రియాంక చోప్రా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రల్లో నటించనున్నారు. ప్రస్తుతం సినిమాకు సంబంధించి టెస్ట్ షూట్లు, కాస్ట్యూమ్ %డ% మేకప్ ట్రయల్స్, స్టంట్ కొరియోగ్రఫీ, ప్రీ విజువలైజేషన్ వర్క్ నడుస్తున్నాయి. ఆస్కార్ విజేతలు, ఇంటర్నేషనల్ వీఎఫ్ఎక్స్ స్టూడియోలతో కలిసి సినిమా పని వేగంగా సాగుతోంది. రాజమౌళి ఎప్పటిలానే స్క్రిప్ట్, టెక్నికల్ పరంగా ఎన్నో ప్రయోగాలు చేస్తూ, అత్యున్నత స్థాయి ప్రమాణాలతో సినిమా రూపొందిస్తున్నారు. ఫస్ట్ లుక్ ఎప్పుడు వస్తుందో అధికారికంగా తెలియకపోయినా, ప్రాజెక్ట్ పట్ల ఉత్సాహం మాత్రం రోజురోజుకీ పెరుగుతోంది. అయితే అభిమానుల ఎదురుచూపులకు ఇంకొన్ని నెలలు వేచి ఉండాల్సిన అవకాశం ఉంది.వచ్చే ఏడాది 2026 ఆగస్టులో ఓ సాలిడ్ ఫస్ట్ లుక్ లేదా గ్లింప్స్ లేదా టీజర్ రిలీజ్ చేసి సినిమాని హైప్ పెంచాలని రాజమౌళి భావిస్తున్నారట. ఈ విషయం తెలిసిన అభిమానులు ఇప్పుడు కాస్త డిసప్పాయింట్ అవుతున్నారు. మరికొందరు రాజమౌళి సినిమా అంటే వెయిట్ చేయాల్సిందేనని సర్ది చెప్పుకుంటున్నారు.

## నితిన్ తమ్ముడు చిత్రానికి థియేటర్లలో రెస్పాన్స్ నిల్.. కానీ నెట్‌ఫ్లిక్స్‌లో మాత్రం

టాలీవుడ్ యాక్టర్ నితిన్ ఇటీవలే 'తమ్ముడు' తో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. వకీల్ సాబ్ ఫేం వేణు శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్నఈ మూవీలో జులై 4న గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న నితిన్‌కు భారీ నిరాశనే మిగిల్చింది. మరోవైపు నిర్మాత దిల్ రాజుకు కూడా థ్రియాట్రికల్ రన్ నష్టాలనే మిగిల్చింది. ఎమోషనల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో సాగే కథనాన్ని అందించే ప్రయత్నం చేసిన డైరెక్టర్ వేణు శ్రీరామ్ వ్యూవర్స్‌ను ఇంప్రెస్ చేయడంలో విఫలమయ్యాడు. కాగా ఈ చిత్రం ఇటీవలే నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగుతోపాటు ఇతర దక్షిణాది భాషల్లో ప్రీమియర్ అయింది. అయితే



తాజా ఫీల్ అందించడంలో.. ప్రేక్షకులను ఎంగేజ్ చేయడంలో వెనకబడిందని చాలా మంది వ్యూవర్స్ అభిప్రాయం వ్యక్తం చేయగా.. నితిన్ రీసెంట్ కథలతో పోలిస్తే ఉత్తమంగా ఉందంటూ మరికొందరు పేర్కొన్నారు. ఈ సినిమాతో సప్తమి గౌడ, స్వసిక టాలీవుడ్ డెబ్యూ ఇచ్చారు. సీనియర్ నటి లయ ఈ చిత్రంతో సిల్వర్ స్క్రీన్‌పై రీఎంట్రీ ఇచ్చింది. ఈ తారల ఎంట్రీ సినిమాపై ఆసక్తిని పెంచినప్పటికీ.. వారి పాత్రలు మాత్రం ప్రేక్షకులపై అంతగా ప్రభావం చూపించలేకపోయాయి. ఇక వర్ష బొల్లమ్మ తన నటనతో సినిమాకు హైలెట్‌గా నిలిచిందని చెప్పొచ్చు. ఈ చిత్రానికి కాంతార ఫేం అజనీశ్ లోకనాథ్ ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు-శిరీష్ సంయుక్తంగా తెరకెక్కించారు. నితిన్ నెక్స్ట్ బలగం ఫేం వేణు యెల్దండి డైరెక్షన్‌లో ఎల్లమ్మ సినిమాలో నటిస్తున్నాడని తెలిసిందే.

# కాంతార 3లో జూనియర్ ఎన్టీఆర్ ఇదే నిజమైతే ఫ్యాన్స్‌కి పూనకాలే..!



హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందిన కాంతార చిత్రం ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ మూవీ సాధించిన విజయంతో ఇప్పుడు కాంతార ప్రీక్వెల్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. రిషబ్ శెట్టి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ప్రీక్వెల్ షూటింగ్ ఇప్పటికే పూర్తి కాగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అక్టోబర్ 2న సినిమా రిలీజ్ కానుంది. ఈ సమయంలో 'కాంతార 3'కి సంబంధించిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈసారి కథని మరో లెవెల్‌కు తీసుకు వెళ్లాలనుకుంటున్న రిషబ్ శెట్టి, విభిన్నమైన కథాంశాన్నిఎంచుకున్నట్టు సమాచారం. అంతేకాకుండా ప్రాజెక్ట్‌లోకి తెలుగు స్టార్ హీరోని కూడా తీసుకోవాలని అనుకుంటున్నాడట. ఇప్పటికే హోంబలే ఫిల్మ్స్ పాన్ ఇండియా లెవెల్‌కి తమ సినిమాలను తీసుకెళ్లడంలో బిజీగా ఉండగా, 'కాంతార 3'లో ప్రత్యేకమైన కాంబోని సెట్ చేస్తుందనే టాక్ వినిపిస్తుంది. ఈ క్రమంలో కాంతార3లో ఎన్టీఆర్‌ని ఓ కామియో పాత్రకి తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నారట. ఇదే నిజమైతే మాత్రం ఫ్యాన్స్ కి పూనకాలు గ్యారెంటీ. అంతేకాదు ఇండియన్ సినిమా స్థాయిలో ఓ బ్లాక్‌బస్టర్ అప్‌డేట్ అవుతుందని అభిప్రాయపడుతున్నారు. రిషబ్ శెట్టి కథలకు, ఎన్టీఆర్ యాక్షన్, ప్రెజెన్స్‌కు క్రేజీ ఫాలోయింగ్ ఉన్నందున ఈ చిత్రంపై అంచనాలు భారీగా పెరుగుతాయి. ఇప్పటికే హోంబలే ఫిల్మ్స్ ఎన్టీఆర్‌తో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. స్క్రిప్ట్ స్టేజిలోనే ఎన్టీఆర్ పేరు ఫిక్స్ అయిందని, రిషబ్ శెట్టి కూడా తన కథకు ఎన్టీఆర్ అయితే బెస్ట్ అని భావించినట్టు సమాచారం. అతి త్వరలోనే ఈ విషయాన్ని అధికారికంగా కూడా ప్రకటిస్తారని అంటున్నారు. ఆ మధ్య ఎన్టీఆర్, కర్ణాటక వెళ్లినప్పుడు రిషబ్ శెట్టి, ప్రశాంత్ నీల్‌తో ఎక్కువ సేపు గడిపాడు.ఏకంగా రిషబ్ శెట్టి ఇంటికి వెళ్లి, వారి ఆతిథ్యం స్వీకరించాడు.. ఆ సమయంలో ఎన్టీఆర్‌కి 'కాంతార 3' కథ వినిపించాడని, అందులో 15 నిమిషాల పాటు కనిపించే కీ రోల్ చేసేందుకు ఒప్పించాడని ఇండస్ట్రీ టాక్.

## మన చాంపియన్ తో కరీనా.. స్టన్నింగ్ గ్లామర్ ట్రీట్!



**బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ ఖాన్ ఎప్పటికప్పుడు ట్రెండింగ్ లో ఉండేలా తన ఫ్యాషన్ సెలెక్షన్లతో ఆకట్టుకుంటుంది.**



బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ ఖాన్ ఎప్పటికప్పుడు ట్రెండింగ్ లో ఉండేలా తన ఫ్యాషన్ సెలెక్షన్లతో ఆకట్టుకుంటుంది. తాజాగా ఆమె జిమ్ లుక్‌లో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఫోటోలు వైరల్‌గా మారాయి. వర్కౌట్ కోసం తీర్చిదిద్దిన స్టైలిష్ అథ్లెజర్ లుక్‌లో కరీనా అటు ఫిట్‌నెస్ విషయంలోనూ, ఇటు గ్లామర్ పరంగానూ మెరిసిపోతూ కనిపించింది. మరింత ఆసక్తికరంగా.. ఆమెతో కలిసి షాట్‌లో బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు కూడా ఉన్నారు. ఈ ఇద్దరి కాంబినేషన్ చూసిన నెటిజన్లు ఫిదా అవుతున్నారు. వంగా ఎంత ప్లాన్ చేసినా సెట్టవ్వట్లేదుగా..? ఫోటోలలో కరీనా వైన్‌రెంట్ కలర్ బాడీకాన్ లెగిన్స్, స్టైలిష్ స్పోర్ట్స్ బ్రాతో యాక్టివ్‌వేర్‌కు కాస్త గ్లామర్ టచ్‌లో చూపించింది. మరో అవుట్ ఫిట్‌లో మెరూన్ టోన్ స్పోర్ట్స్ సెట్‌లోనూ మెరిసింది. స్పోర్ట్స్ షూస్, హైసోక్స్ కలయికలో ఆమె లుక్ యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇట్స్ జిమ్ క్లాస్, టుడే అండ్ ఎవరిడే.. అని క్యాప్షన్ కూడా పెట్టింది. ఇవి ఫిట్‌నెస్‌పై ఆమె ఆసక్తిని తెలియజేస్తున్నాయనడంలో సందేహం లేదు. కరీనా తన వయస్సులోనూ ఫిట్‌గా ఉండటం, అందాన్ని ఎప్పటికప్పుడు మెయింటైన్ చేయడం ఇదే కాదు మొదటిసారి కాదు. కరీనా కెరీర్ విషయానికి వస్తే.. 2000లో రెఫ్యూజీ సినిమాతో బాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన ఈ అందాల భామ, తన నటనతో ఎన్నో హిట్ సినిమాలు అందించింది. జబ వి మెట్, తషన్, త్రీ ఇడియట్స్, బజరంగీ భాయిజాన్, ఉడ్తా పంజాబ్, గుడ్ న్యూస్, లాల్ సింగ్ ఛడ్డా వంటి చిత్రాల్లో ఆమె నటనకు ప్రశంసలు దక్కాయి. కన్నడ సూపర్ హిట్ హారర్ మూవీ.. తెలుగు ట్రైలర్ చూశారా? స్టార్ హీరోలతో పాటు కంటెంట్ ఆధారిత పాత్రలను కూడా చేసి తన ప్రత్యేకతను నిలబెట్టుకుంది. ప్రత్యేకంగా చెప్పాలంటే, గ్లామర్‌కి తగ్గట్టే పర్ఫామెన్స్ చూపించగలిగే తక్కువమంది నటీమణుల్లో కరీనా ఒకరు. తాజాగా ఆమె ఓపెన్‌గా సోషల్‌లైఫ్, వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ పై ఫోకస్ చేస్తూ, తన ఫిట్‌నెస్ షెడ్యూల్‌ను అందరితో షేర్ చేస్తూ మరింతగా మోటివేట్ చేస్తోంది. గతంలో ప్రసవాల అనంతరం బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్‌తో ఆమె అందించిన మెసేజ్ ఎంతో మందికి ప్రేరణగా మారింది. ఇక ఇప్పుడు జిమ్ లుక్ ఫోటోలతో మళ్లీ చర్చల్లోకి వచ్చింది.